జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 15 సెప్టెంబర్ 2025 పేజీలు : 14




2 లో..



## మత సామరస్యాన్ని పాటించుకోవాలి

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ కలెక్టరేట్ ,సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)

ఈనెల 15వ తేదీన సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఒక ప్రకటన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , సోమవారం నల్లగొండ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో జిల్లా అధికారులతో నిర్వహిస్తున్న సమీక్ష సమీక్ష సందర్భంగా ప్రజావాణి ఉండదని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని అన్నారు.



## సర్వేల్ గురుకులానికి వన్నె తెస్తున్న
# పూర్వ విద్యార్థులు

- ఉన్నత పదవులను అలంకరిస్తున్న సర్వేల్ విద్యార్థులు
- ఐఎంఏ హెచ్ అధ్యక్షునిగా సర్వేల్ పూర్వ విద్యార్థి డాక్టర్ బూడిద నరేందర్ రెడ్డి
- అలుమిని అసోసియేషన్ సర్వేల్ అధ్యక్షునిగా పనిచేస్తున్న నరేందర్ రెడ్డి




సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 14, (ప్రజాజ్యోతి) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు అనేక ఉన్నత పదవులను అలంకరిస్తూ పాఠశాలకు వన్నెతెస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, రాజకీయ రంగాలలో ఉన్నత స్థానాలలో కొనసాగుతూ వస్తున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ లతో పాటు దేశ విదేశాలలో డాక్టర్లు, ఇంజనీర్లు, సాఫ్ట్వేర్, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో రాణిస్తున్నారు. తాజాగా గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం (అలుమిని అసోసియేషన్) అధ్యక్షుడు ...మిగతా 2లో

## నెత్తురోడుతున్న జాతీయ రహదారి
# జగదేవ్పూర్ చౌరస్తా

- ఇంకెంత మంది ప్రాణాలు పోవాలి
- ప్రజల ప్రాణాలంటే లెక్క లేదా ఎందుకు రోడ్లను నిర్మాణం చేయలేకపోతున్నారు
- అధికారులారా జవాబు చెప్పండి ప్రజలకు

మిగతా 2లో



## పోలీస్ గ్రీవెన్స్ డే రద్దు

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**

నల్గొండ సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి)

సోమవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జిల్లా పర్యటన దృష్ట్యా పోలీస్ గ్రీవెన్స్ డే రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.కావున జిల్లా ప్రజలు గమనించ గలరని మనవి.



# మత సామరస్యాన్ని పాటించుకోవాలి

మిలాద్ జులూస్ ర్యాలీని ప్రారంభించిననల్లగొండ వన్ టౌన్ సీఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి

ప్రవక్త మహమ్మద్ బోధనలు ప్రపంచ మానవాళికి స్ఫూర్తి దాయకం



నల్గొండ సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి)

మత సామరస్యాన్ని పాటించుకుంటూ ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహించుకోవాలని వన్ టౌన్ సీఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మిలాద్ ఉన్ నబీ పురస్కరించుకొని ఆదివారం నల్లగొండ పట్టణంలోని సయ్యద్ లతీఫ్ షావలి ప్రాంగణంలో మిలాద్ జులూస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మిలాద్ జులుస్(ర్యాలీ)ని జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. ఈ ర్యాలీ దర్గా మెట్ల వద్ద ప్రారంభమై క్లాక్ టవర్, ఆర్పి రోడ్డు, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, ఓల్డ్ సిటీ చౌరస్తా, న్యూ ప్రేమ్ టాకీస్, ప్రయాణించి దర్గా మెట్ల వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్, పెద్దలు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతంగా పోరాటా అమరవీరుల వారోత్సవాలను జయప్రదం చేయండి

సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు

మునగాల సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి):-

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం తెలంగాణ వ్యాప్తంగా భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. ఆదివారం సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన సిపిఎం పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ మునగాల పరగణ ప్రాంతం జమిందార్ ఆగడాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో మట్టి మనసుల యదను తట్టి ఎట్టి బ్రతుకులను విముక్తి గాయించిన అమరవీరుల ను యాది చేసుకుంటూ ఈనెల 16న జగన్నాథపురం గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల 76వ వారోత్సవ సభను జయప్రదం చేయాలని ఈ సభకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి హాజరవుతున్నారు. ఈ వారోత్సవాల సభ సందర్భంగా మండల కమిటీ సభ్యులు పార్టీ శాఖ కార్య దర్శులు పార్టీ సభ్యులు హాజరుకావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, వీరబోయిన వెంకన్న, బోళ్లకృష్ణారెడ్డి, ఇంకా తదితరులు పాల్గొన్నారు.



# నెత్తురోడుతున్న జాతీయ రహదారి జగదేవ్పూర్ చౌరస్తా

ఇంకెంత మంది ప్రాణాలు పోవాలి

ప్రజల ప్రాణాలంటే లెక్క లేదా

ఎందుకు రోడ్లను నిర్మాణం చేయలేకపోతున్నారు

అధికారులారా జవాబు చెప్పండి ప్రజలకు

భువనగిరి,సెప్టెంబర్ 14

ప్రజాజ్యోతి)బిఆర్ఎస్ పార్టీ పట్టణ మరియు,మండల శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని జగదేవపూర్ రోడ్డు,గుంతల మయమై మరియు జగదేపూర్ రైల్వే బ్రిడ్జి పై గుంతలు పడి రోజు వాహనదారులు,పడి గాయాల పాలవుతున్నారు మరియు గత నెల రోజుల నుండి ప్రమాదాలు జరిగి ముగ్గురు చనిపోవడం జరిగింది. అయిన ప్పటికీ,ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడి రోడ్డుని బాగు చేపిద్దాం అనే ఆలోచన లేకపోవడంతో ఆదివారం,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది ఈ రోడ్డును పట్టించుకోని ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ అధికారులు మేలుకొని వెంటనే రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ ధర్నా నిర్వహిస్తూ ఉంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో నాయ కులను అరెస్టు చేయించి పోలీస్,స్టేషన్ కి తరలించడం జరిగింది.ఇలాంటి అక్రమ అరెస్టులతో భయపడేది



లేదని 4 రోజుల్లోపు పనులు మొదలు పెట్టాలని లేనియెడల భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,మండల అధ్యక్షులు జనగాం పాండు,పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు ఖాజా,అజీముద్దీన్ఇట్టబోయిన గోపాల్, కుశంగల రాజు తాడూరు బిక్షపతి,మైనారిటీ నాయకులు ఎండీ ముజీబ్ ఎండీ ఇస్మాయిల్,ఎండీ బురాన్,ఎండీ రహీం, అమీర్ అలీ యువజన నాయకులు పెంట నితీష్, సయ్యద్ ఆమెర్ నాగారం సూరజ్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేల్ గురుకులానికి వన్నె తెస్తున్న పూర్వ విద్యార్థులు

ఉన్నత పదవులను అలంకరిస్తున్న సర్వేల్ విద్యార్థులు

ఐఎంఏ హెచ్ అధ్యక్షునిగా సర్వేల్ పూర్వ విద్యార్థి డాక్టర్ బూడిద నరేందర్ రెడ్డి

అలుమిని అసోసియేషన్ సర్వేల్ అధ్యక్షునిగా పనిచేస్తున్న నరేందర్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)




డాక్టర్ బూడిద నరేందర్ రెడ్డి 6000 మంది డాక్టర్లు సభ్యులు గా ఉన్న" ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైదరాబాద్" బ్రాంచ్ కి అధ్యక్షునిగా ఎన్నికై సర్వేల్ పాఠశాల కు మరింత పేరు ప్రఖ్యాతులు తెచ్చారు. సర్వేలు గురుకుల పాఠశాలలో 1979 బ్యాచ్ లో పదవ తరగతి ఉత్తీర్ణుడైన నరేందర్ రెడ్డి ఇంటర్ నాగార్జునసాగర్ గురుకులంలో, ఎంబిబిఎస్ ఉస్మానియా మెడికల్ కళాశాలలో, పీజీ పీడియాట్రిక్స్ నీలోఫర్ హాస్పిటల్ లో చదివారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన నరేందర్ రెడ్డి గతంలో తెలంగాణ హాస్పిటల్ అండ్ నర్సింగ్ హోమ్ అసోసియేషన్ (తానా) హైదరాబాద్ సంఘానికి అధ్యక్షునిగా పనిచేశారు. గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ఏర్పాటు చేసి అనేక సేవా రంగాలలోనూ రాణిస్తున్నారు.

**టీజీపీఎస్సీ చైర్మన్గా పనిచేస్తున్న ఐఏఎస్ బుర్ర వెంకటేశం**

సర్వేల్ గురుకుల పూర్వ విద్యార్థి మహేందర్ రెడ్డి ఇప్పటికే రాష్ట్ర డిజిపిగా, టీజీపీఎస్సీ చైర్మన్ గా పని చేసి పదవి విరమణ పొందారు. పూర్వ విద్యార్థి బుర్ర వెంకటేశం ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్ గా పనిచేస్తున్నారు. మరో పూర్వ విద్యార్థి రాష్ట్ర అగ్నిమాపక శాఖ డీజీగా వై నాగిరెడ్డి పనిచేస్తున్నారు. ప్రభుత్వ ప్రైవేటు పదవులలో అనేకమంది సర్వేలు గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు ఉన్నత స్థానాలలో పనిచేస్తున్నారు. రాజకీయాలలో గాదరి కిషోర్ కుమార్ తుంగతుర్తి ఎమ్మెల్యేగా పనిచేశారు. తాజాగా అలుమిని అసోసియేషన్ (సర్వేల్ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం) అధ్యక్షునిగా పనిచేస్తున్న డాక్టర్ బి నరేందర్ రెడ్డి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైదరాబాద్ బ్రాంచ్ కి అధ్యక్షునిగా ఎన్ని కవడం పట్ల అలోమిని అసోసియేషన్ సభ్యులు, ఈ ప్రాంత ప్రజలు, విద్యార్థులు, రాజకీయ నాయకులు అభినందిస్తున్నారు. భవిష్యత్తులో సర్వేలు పూర్వ విద్యార్థులు మరిన్ని పదవులు అలంకరించాలని కోరుతున్నారు.



# మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక




## నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులతో కాపు సంఘం నాయకులు

**ఆలేరు, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి):**

ఆలేరు పట్టణంలోని మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు ఆదివారం ఆలేరు పట్టణంలోని కొలనుపాక రోడ్డులోని మున్నూ రు కాపు భవనములో జరిగిన సమావేశంలో గౌరవాధ్య క్షులుగా పోరెడ్డి శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా చిరిగే శ్రీనివాస్, ఏలగల స్వామి, పగడాల రాంబాబు, పంతం కృష్ణ, తోట మల్లయ్య, తోట నారాయణ, ఎలుగల పాపయ్య, ఏలుగల కుమారస్వామిలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, అధ్యక్షుడిగా ఏలుగల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ఏలుగల వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఎలుగల శివుడు, కందుల యాదగిరి, గాండ్ల రమేష్, జుల శ్రీధర్, కార్యదర్శులుగా ఎలుగల మహేందర్, ఏలగల భూపాల్, పూల మహేందర్, లక్కకుల ఉప్పలయ్య, సహాయ కార్యదర్శులుగా ఎలుగల బాలరాజ్, సోమిశెట్టి మహేందర్, పోరెడ్డి ప్రసాద్, ఎలుగల శివ, కోశాధికారిగా పత్తి రాములు, సహకోశాధికారిగా ఎలుగల కృష్ణమూర్తి, ప్రచార కార్యదర్శిగా భాశెట్టి రమేష్, కార్యవర్గ సభ్యులుగా గుడారపు శ్రీనివాస్, తోటరాము, సుంకరి రఘు, పూల హనుమంతు, పగడాల బాలకుమార్, తోట భాస్కర్, ఎలగల నరేందర్, ఎలగల జగన్, మణికొండ బాలరాజ్, అల్లం భుజలింగం, ఎలగల చంద్రమౌళి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఏలుగల ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులకు ఘన సన్మానం చేశారు. మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్ గారికి సంఘ సభ్యులు ప్రత్యేక సత్కారం చేశారు.సభ్యులు నూతన కార్యవర్గం సంఘ అభివృద్ధి, ఏకత సాధన కోసం కృషి చేస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు.

# ఆత్మీయుల ఆ"పూర్వ"సమ్మేళనం



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలోని జిబిఆర్ గార్డెన్లో ఆదివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1985-86 ఎస్ఎస్సి బ్యాచ్ ఆత్మీయుల ఆపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొంటూ మరుపురాని మదురక్షణాలతో తమను తాము మైమరచి ఉత్సాహంగా గడిపారు. అనంతరం కేక్ కటింగ్ చేసి మిత్రులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు తడక రమేష్, అధ్యక్షుడు తడక విష్ణుదాస్, ఉపాధ్యక్షులు మెరుగు ఎతినందం, పిట్ట ఇందిరా, ప్రధాన కార్యదర్శి మోద్దు సంజీవరెడ్డి, కార్యదర్శులు మేకల చొక్కా రెడ్డి, దోర్నాల శేషగిరి, ఏనుగు అనుజ, కోశాధికారి గుర్రం వెంకటేష్, కన్వీనర్ పెండం పాండురంగం, కార్యవర్గ సభ్యులు చంద్రయ్య, శ్రీనివాస్, ఆకుల రామచంద్రం, గుత్తికొండ మురళి, రాపోలు భాస్కర్, పాలదీ యాదగిరి, వరాల యాదిరెడ్డి, మల్లారెడ్డి, వారాల నరేందర్ రెడ్డి జంగారెడ్డి, సభ్యులు అంకం యాదగిరి, కర్నాటి బాలరాజు, కొయ్యడ నరసింహ, రెపక జగన్ గుప్త తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా కోడిసెల శంకరయ్య ఎన్నిక

## అంబేద్కర్ ఆశయ సాధనకు

## యువత కృషి చేయాలి

## - అధ్యక్షులు కోడిసెల శంకరయ్య

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి)**

నేటి యువత అన్నిరంగాల్లో రాణిస్తూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కోడిసెల శంకరయ్య కోరారు. మండలంలోని పిలాయపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా



ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా కోడిసెల శంకరయ్య, ఉపాధ్యక్షులు గ్యార శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కొమ్మన రమేష్, కార్యవర్గ సభ్యులు కంజర్ల బుచ్చయ్యా, కంజర్ల నరసింహ, బంగారి పర్వతాలు గ్యార శంకరయ్య, సుక్క స్వామి, మీసాల జంగయ్య, పెరమాండ్ల బాలయ్య, తోట్ల పాపయ్య ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# యువశక్తి యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షులుగా ఐలపురం నరేష్, ఉపాధ్యక్షులుగా ఇబ్రహీం

**చిట్యాల సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని పదో వార్డు యువశక్తి యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులుగా సిలివేరు శేఖర్, నూతన అధ్యక్షులుగా ఐలాపురం నరేష్, ఉపాధ్యక్షులుగా ఎస్.కె ఇబ్రహీంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా మద్ది మధు, కార్యనిర్వహణ అధ్యక్షులుగా గుండ్లపల్లి వెంకన్న, కార్యదర్శిగా చింతపల్లి ప్రవీణ్, సహాయ కార్యదర్శిగా గూడ సాయికిరణ్, కోశాధికారులుగా సిలివేరు పరమేష్, బొడ్డుపల్లి శ్రీను,



బెల్లం నవీన్, బొడ్డుపల్లి ఉపేందర్, గూడ శ్రీకాంత్, గణేష్, వరప్రసాద్, గౌరవ సలహాదారులుగా బెల్లం క్రాంతి కుమార్, నిమ్మనగోటి శ్రీనివాసు, ఆవుల మహేష్, ఏరుకొండ వెంకన్న, సిలివేరు వెంకన్న, సాయినోజు శివ యదాసు నరేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సందర్భంగా నూతన అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ యువశక్తి యువజన సంఘం అభివృద్ధికి కోసం ప్రతి సభ్యులందరి సహకారంతో ముందుకు వెళుతూ మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తూ సంఘానికి మరింత పేరు వచ్చేలా కృషి చేస్తానని, సంఘంలో నూతనంగా సభ్యత్వం పొందాలనుకునే వారు పొందవచ్చని, ఇకనుండి ప్రతి కార్యక్రమాన్ని పదో వార్డు, మున్సిపాలిటీ ప్రజల సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం సోషల్ మీడియా ఇన్చార్జిలు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పైళ్ళ శివశంకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా వంద మందికి అన్నదానం

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 14( ప్రజా జ్యోతి): ప్రతినిత్యం నిరుపేదలకు, నిస్సహాయులకు బాటసారిలకు భిక్షాటన చేసేవారికి మనం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు దైద నాగరాజు నడిపిస్తున్న అన్నదాన కార్యక్రమంలో శనివారం మండల కేంద్రంలోని చౌటబాయి గ్రామానికి చెందిన పైళ్ళ వెంకట్ రెడ్డి - అరుణ దంపతులకు కుమారుడు శివశంకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా అన్నదానం చేశారు . ఈ కార్యక్రమంలో పైళ్ళ లింగారెడ్డి, సోమ అనంతరెడ్డి, భాషనబోయిన అశోక్,అనంతుల మల్లేష్ గౌడ్, పైల రాజిరెడ్డి, సోమ మునేందర్ రెడ్డి, కళ్లెం సత్తిరెడ్డి, సోమ సుధాకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రామిరెడ్డి, మనోహర్ రెడ్డి, చింటూ, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.



# ఆర్థిక సాయం

ఆలేరు, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి): ఆలేరు పట్టణం బీసీ కాలనీకి చెందిన బల్ల శ్రీనివాస్ అకస్మాత్తుగా మరణించడం పట్ల శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం శ్రీనివాస పార్థివదేవాన్ని సందర్శించిన వారు శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆర్థిక సాయం అందజేశారు. సంఘం అధ్యక్షుడు, సభ్యులందరి తరపున సంతాపం ప్రకటిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని మరణించిన శ్రీనివాస్ కుటుంబానికి సంఘం నుండి పది వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు మాట్లాడుతూ మన సంఘానికి శ్రీనివాస్ చేసిన సేవలు మరువలేనివి. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ సంఘం అండగా ఉంటుందని భరోసా ఇస్తున్నాంఅన్నారు.



# రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన యాదాద్రి జిల్లా క్రీడాకారులు

**క్రీడాకారుల ఉద్దేశించి మాట్లాడుతున్న పూల నాగయ్య**

**శ్రీనివాసులు సత్కరిస్తున్న క్రీడాకారులు**






**ఆలేరు, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి):**

ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో ఆదివారం జరిగిన 35వ సబ్ జూనియర్ బాల-బాలికల కబడ్డీ జిల్లా సెలక్షన్స్ యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా నలుమూలల నుండి 190 మంది బాల, బాలికలు పాల్గొని ఉత్సాహంగా తమ ప్రతిభను ప్రదర్శించారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పూల నాగయ్య అధ్యక్షతన జరిగిన క్రీడలను ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంది. ప్రభుత్వపరంగా మరియు పట్టణ స్థాయిలో నా వంతు సహకారం అందిస్తాను. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొని పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని అన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు క్రీడాకారులు ఘనంగా సన్మానించారు.అనంతరం పాల్గొన్న క్రీడాకారులను పేరుపేరునా పరిచయం చేసుకున్నారు. ఈ రోజు సెలక్షన్లలో ఎంపికైన జిల్లా క్రీడాకారులు ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లా ముప్కల్ పట్టణంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గంధ మల్లకుమార్, సహాయ కార్యదర్శి సింగం విజయ్, పి.డి. గడసంతల మధుసూదన్, వెంకటరమణ, మాదాసు జోసెఫ్, మోత్కూరు యాదయ్య, పి.ఈ.టి లు శ్రీలత, పల్లె రమేష్ రెడ్డి, అచ్చిన సురేందర్, మరాటి లింగస్వామి, పూల చంద్రకుమార్, యాట సందీప్, బర్మా మనోహర్, ప్రతాప్, కరుణాకర్, రాకేష్, వెంకటేష్, పరుశరాములు, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పూల సూర్యకుమార్, రాహుల్, మాధవ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ సాయం

ఆలేరు, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి): ఇటీవల అనారోగ్యంతో ఆలేరు పట్టణం 9వ, 12వ వార్డులకు చెందిన కోంకల నాగమ్మ, ఆలేటి యాదమ్మ, ఎమ్మా నరసింహ లు మరణించగా వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్,



ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యాదమ్మ, నరసింహ కుటుంబ సభ్యులకు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మల్లెల శ్రీకాంత్, ఎగ్గిడి శ్రీశైలం, మోర్తల మోహన్ రెడ్డి, బాల్దె రాములు, జెట్ట సిద్దులు, బండ శ్రీనివాస్, దడిగే అనిల్, పేరబోయిన కృష్ణ, జూకంటి సంపత్, వెళ్ళ నవీన్, జల్లి నాగరాజు, మహ్మద్ జలీల్, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఎప్పటికీ స్ఫూర్తినిస్తుంది

### -సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్

హుజూర్ నగర్ సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి) తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు చూపించిన ధైర్యం,నిబద్ధత,త్యాగనిరతి ప్రజలందరికీ స్ఫూర్తినిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు.ఆదివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా హుజూర్ నగర్ లోని అమరుల స్తూపానికి నివాళులర్పించారు. నైజాం నవాబుల నిరంకుశ పాలన, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా దేశ చరిత్రలోనే గొప్ప పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అన్నారు.1946 నుండి 1951 వరకు సాయుధ పోరాటంలో ఎందరో కమ్యూనిస్టులు అమరులయ్యారు అన్నారు.వారి ప్రాణాల త్యాగాలతోనే నేడు ప్రజలు స్వేచ్ఛ సమానత్వాన్ని అనుభవిస్తున్నారు. వారిని స్మరించుకోవడం నివాళులర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీను,దేవరం మల్లేశ్వరి,కొప్పోజు సూర్యనారాయణ, కందుల వెంకటేశ్వర్లు,సోమగాని కృష్ణ,దొంతగాని సత్యనారాయణ,యల్లావుల రమేష్,ఇందిరాల వెంకటేశ్వర్లు, జడ వెంకన్న,చేన్నగాని సైదులు, యల్లావుల ఉమా తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉంది

### -కేసీఆర్ చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ ఆనాటి రోజులు తెచ్చింది

### -రైతు రాజ్యం కాదు.. కాంగ్రెస్ పార్టీ దగా రాజ్యం

### -రేవంత్ రెడ్డి చేసిన అప్పుతో ఢిల్లీకి మూటలు

### దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి) ఒక్క సంచి యూరియా కోసం చెప్పులు, పట్టా పుస్తకాలు లైన్లో పెట్టి గంటలు తరబడి నిలబడి రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ.... ఒక్క యూరియా బస్తా కుడా దొరకని పరిస్థితి ఉంది అని ఆయన తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగారైతులు యూరియా కావాలని మొత్తుకుంటున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డి కి దున్నపోతు మీద వాన పడ్డట్టు ఉంది అని ఆయన అన్నారు.రైతులు యూరియా కోసం అరిగోస పడుతుంటే కనీసం ఈ ప్రభుత్వలో చలనం లేదు అని ఆయన ఆరోపించారు.అటు రాష్ట్ర వ్యాప్తంగా మరియు ఇటు దేవరకొండ నియోజకవర్గం లో యూరియా కొరత ఉంది అని తెలిపారు. పిఎసిఎస్ కేంద్రాల వద్ద యూరియా కోసం రాత్రంబవళ్ళు తిండి నిద్రా హారాలు మాని రైతులు పడిగాపులు కాసిన పరిస్థితి ఉంది అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కి ఓటేస్తే పాత రోజులు వస్థాయని కేసీఆర్ గారు ఎప్పుడో అన్నారు అని ఆయన గుర్తు చేశారు.కేసీఆర్ అన్న మాటనే నిజమైంది అని ఇప్పుడు రైతులు గుర్తు చేసుకుంటున్నారు అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేసాం అని రైతులు బాధపడుతున్నారు అని ఆయన అన్నారు .కేసీఆర్ రాకున్నా మొదలు ఏ పరిస్థితులు ఉన్నాయో కాంగ్రెస్ పార్టీ వచ్చాక మళ్ళీ అవే పరిస్థితులు వచ్చాయి అని ఆయన తెలిపారు.వరి పొట్ట దశకు వస్తున్నది..ఈ రెండు మూడు రోజుల్లో యూరియా అందకపోతే



దిగుబడి రాదు. రైతు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది అని ఆయన స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అనాడు అనేక ఆగం మాటలు మాట్లాడినారు,మాది రైతు ప్రభుత్వం అని మోసం మాటలు చెప్పారు.కాని ఇది రైతు రాజ్యం కాదు దగా రాజ్యాంగ మారింది అని ఆయన అన్నారు.2 లక్షల రుణమాఫీ అన్నారు, రుణమాఫీ పూర్తి గా చేయకుండా రైతులను మోసం చేసారు అని ఆయన అన్నారు.15000 రైతు భరోసా అని చెప్పి ఉన్న రైతుబంధు ఎగొట్టారు అని ఆయన అన్నారు.వడ్లకు 500 బోనస్ అని చెప్పారు దాని ఊసే లేదు.వ్యవసాయానికి 24 గంటల కరెంట్ అని చెప్పి రోజు నాలుగైదు సార్లు కోతలు పెడుతున్నారు అని ఆయన తెలిపారు.ఒక్క యూరియా బస్తా ఇయ్య చాతకాదు కానీ లక్ష యాభై వేల కోట్లతో మూసి రివర్స్ ఫ్రంట్ చేస్తా అంటాడు,రైతులకు ఒక్క యూరియా బస్తా ఇయ్య చేత కాదు కానీ లక్షల కోట్లతో ఫ్యూచర్ సిటీ కడుత అంటాడు రేవంత్ రెడ్డి,హామీల అమలు గురించి అడిగితే కేసీఆర్ అప్పులు చేసిండు అని మాట్లాడుతున్నారు అని ఆయన అన్నారు.మహిళలకు 2500 ఏమయ్యాయి, తులం బంగారం ఎక్కడ పోయింది,ఇంట్లో అవ్వ తాత లకు ఇద్దరికీ ఇస్తామన్నా 4000 పెన్షన్ ఏమైంది,ఇప్పటి కైనా కమిషన్ లు తీసుకునుడు ఢిల్లీకి మూటలు పంపుడు లాంటి పనులు, బుడ్డర ఖాన్ మాటలు మాట్లాడటము అపి పాలనా మీద ద్రుష్టి పెట్టి ఇచ్చిన హామీలు అమలు చేయమని డిమాండ్ చేశారు.

# జీవో నెం.12ను సవరించాలి: యల్క సోమయ్య గౌడ్

**తుంగతుర్తి, సెప్టెంబర్ 13,(ప్రజా జ్యోతి):**

భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు జీవో నెం.12ను సవరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతుల మల్లయ్య అధ్యక్షతన తెలంగాణ భవన నిర్మాణ కార్మిక



సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమ నిధులు రూ.346.36 కోట్లను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీకి బదిలీ చేయడంపై తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రభుత్వం నిజంగా కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాల్సిందిపోయి, నిధులను పక్కదారి పట్టిస్తోందని ఆరోపించారు. జూలై 7న ప్రవేశపెట్టిన జీవో నెం.12ను తక్షణమే సవరించాలని, లేకపోతే ఈ నెల 15 నుంచి 22 వరకు జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు యం.రాంబాబు, బోయిని మల్లయ్య, నార్ల రంగయ్య, మల్లెపాక సోమయ్య, వంగాల శేఖర్, షేక్.అబ్బాస్, మన్సూర్ అలీ, మల్లెపాక నగేష్, బొంకూరి జలంధర్, కరిమెల శేఖర్, గడ్డం శివ, విక్రమ్, పాల్గొన్నారు.

# భూషి లక్ష్మమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత...

**లింగరాజుపల్లి గ్రామంలో వైయస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హృదయానికి హత్తుకునే సేవా కార్యక్రమాలు..**

**ఆత్మకూర్ ఎం సెప్టెంబర్ 14 ( ప్రజా జ్యోతి)**

ఆత్మకూర్ మండలం లింగరాజుపల్లి గ్రామంలో ఇటీవల అకాల మరణం చెందిన భూషి లక్ష్మమ్మ గారి కుటుంబాన్ని బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పరామర్శించి, ఆపద్బాంధవంగా నిలిచారు. ఈ సందర్భంగా వైయస్సార్ ఫౌండేషన్ అధినేత బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు ఎర్ర సోమిరెడ్డి సహకారంతో బాధిత కుటుంబానికి రూ.10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామస్థుల ముందుగానే ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.పార్టీ పట్ల,నాయకుల పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగేలా చేసింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మెట్టు జితేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ఎడ్ల రఘుపతి రెడ్డి, ఎర్ర గోవర్ధన్ రెడ్డి, ఆలేరు యూత్ ప్రధాన కార్యదర్శి ఎర్ర నవీన్ రెడ్డి నర్సింగరావులు,కాశి చంద్రయ్య,మల్లేష్, నగేష్, నాగరాజు,నరేష్, మహేష్ శివ తదితరులు పాల్గొన్నారు.



# భాగవతం సంస్కారాన్ని పెంపొందించే అరుదైన గ్రంథం: బాచంపల్లి సంతోష్ శాస్త్రి

**ఆలేరు, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)**

:సంస్కారమే నిజమైన సంపదమని, మానవ సమాజంలో సంస్కారాన్ని పెంపొందించే అరుదైన గ్రంథమే శ్రీమద్భాగవతం అని ప్రముఖ ప్రవచనకారులు బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి అన్నారు. ఆదివారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని శ్రీ మాతా పితృ గోక్షేత్రం లో జరుగుతున్న భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞం లో ఆయన ప్రత్యేక ప్రవచనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భాగవతం మనిషి జీవన విధానాన్ని మార్చే శక్తివంతమైన గ్రంథం మని, దానిని శ్రద్ధగా వినడం, అనుసరించడం వల్ల వ్యక్తిత్వం శుద్ధి చెంది, సమాజం సద్గుణాల దిశగా పయనిస్తుంది అన్నారు. భాగవత సప్తాహంలో భాగంగా ఆదివారం హైదరాబాద్ బాలవిహార్, దేవీ గ్రూప్ వారు భగవద్గీత పారాయణ చేశారు. అలాగే పులి సీతారామ శర్మ ఆధ్వర్యంలోని వేదపండితులు భాగవత మూలపారాయణ నిర్వహించారు. గోక్షేత్రం అధ్యక్షులు బిజుమళ్ల బిందుమాధవ శర్మ మాట్లాడుతూ యజ్ఞంలో ఆరోగ్యం కోసం మహాసౌర హోమం, వివాహ ప్రాప్తి కోసం స్వయంవర పార్వతి హోమం నిర్వహించాం. భక్తులు విస్తృతంగా పాల్గొని దైవ అనుగ్రహాన్ని పొందుతున్నారు అని




తెలిపారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై జ్ఞాన యజ్ఞాన్ని ఆలకించారు.

# ఉదయ సముద్రంలో చేపల వేటకు వెళ్లి మృత్యుకారుడు మృతి

**బలమైన గాలి రావడంతో**

**తెప్ప తిరగబడి ప్రమాదం**

**నల్గొండ టూ టౌన్ ఎస్సై సైదులు**

**నల్గొండ సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి)**

చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ మత్స్యకారుడు మృత్యువాతపడ్డాడు అని నల్గొండ టూ టౌన్ ఎస్సై సైదులు తెలిపారు. ఈ సంఘటన శనివారం జరగ్గా ఇవాళ(ఆదివారం) మృతదేహం లభ్యమైంది. మాడుగుల పల్లి మండలం గజలాపురం గ్రామానికి చెందిన సింగం యాదగిరి పెద్దదేవులపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో సభ్యుడిగా ఉన్నాడు. చేపలు పట్టడమే యాదగిరి వృత్తి కావడంతో నల్లగొండ



జిల్లా కేంద్రంలోనో బీటీఎస్‌లో నివాసముంటూ, పానగల్ చెరవులో చేపలు పట్టుకుని జీవించేవాడు.రోజు మాదిరిగానే శనివారం మధ్యాహ్నం సింగం యాదగిరి అతని కొడుకు వరుణ్ తేజ్ ఇద్దరు కలిసి పానగలు ఉదయ సముద్రం కట్ట వద్దకు వెళ్లి వరుణ్ తేజ్ ను అక్కడ కూర్చోబెట్టి యాదగిరి చేపలు పట్టేందుకు వల తీసుకొని తెప్పపై చెరువులోకి వెళ్ళాడు. తెప్ప పైనే ఉండి వలతో చేపలు పడుతుండగా ఒక్కసారిగా వర్షం కురిసి, బలమైన గాలి రావడంతో తెప్ప ప్రమాదవశాత్తు తిరగబడి సింగం యాదగిరి చెరువులో మునిగాడు. కట్ట మీద కూర్చున్న వరుణ్ తేజ్ చూసి అక్కడున్న వారి సహాయంతో పోలీసులకు సమాచారం అందించి యాదగిరి ఆచూకీ కోసం వెతికారు. రాత్రి సమయం కావడంతో వెతికినా దొరకలేదు ఆదివారం ఉదయం జాలర్ల సహాయంతో ఉదయ సముద్రంలో గల్లంతైన యాదగిరి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి భార్య సింగం సత్యవతి టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కు తరలించారని ఎస్సై సైదులు తెలిపారు.

# మోషే మృతి బాధాకరం.. లక్ష్మీనారాయణ రెడ్డి.

**నడిగూడెం, సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి:**

మండల పరిధిలోని చాకిరాల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు,ఎమ్మార్పీఎస్ నాయకుడు మిట్టగనుపుల మోష మృతి చెందటం బాధాకరమని టిపిసిసి డెలిగేట్ సభ్యులు ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతలకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు.జ్వరంతో బాధపడుతూ ఆదివారం మృతి చందగా చాకిరాలలోని మృతుడు ఆదివారం నివాసంలో మోష మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి స్నేహితుడిగా ఆప్యాయతగా పలకరిస్తూ అందరి నోట మెలిగే మోషే అకస్మాత్తుగా మృతి చెందటం బాధాకరమన్నారు. వారి కుటుంబాని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.వారి వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, మాజీ జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజ్,మాజీ వైస్ ఎంపీపీ దేవబత్తిని వెంకటనరసయ్య, గ్రామ మాజీ సర్పంచ్ యాతాకుల వీరస్వామి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దున్న శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపురెడ్డి సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,గుజ్జా అంజి, పాతకోట్ల నాగేశ్వరావు, నూకపంగు వెంకటేశ్వర్లు,మీసాల శ్రీను,దున్న లింగయ్య, రెడ్డి సైదులు శ్యామ్ ఏసుబాబు, దున్న శ్రీకాంత్, శ్రీను, సందీప్, పందిటి నవీన్, ఫిరోజ్, పిచ్చయ్య,నాగార్జున, నాగరాజు, నరేష్, వంశీ, మధు, నగేష్, కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ బీఎస్పీ ఎమ్మార్పీఎస్ పార్టీ నాయకులు కుల సంఘం నాయకులు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



# కూచిపూడి నాట్యం లో జాతీయస్థాయిలో ప్రధమ బహుమతి అందుకున్న సిరివెన్నెల

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 14,( ప్రజాజ్యోతి ):**



మిర్యాలగూడ పట్టణంలోని సిరిమువ్వ నాట్యాలయం కు చెందిన చిన్నారి శ్రీపాద సిరివెన్నెల కూచిపూడి నాట్యంలో జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి అందుకొని అబ్బురపరిచింది. పట్టణానికి చెందిన సిరిమువ్వ నాట్యాలయంలో నాట్య గురువు కలకొండ రాము దగ్గర కూచిపూడి లో నృత్యం నేర్చుకొని ఎంతోమంది విద్యార్థులు అవార్డులను సంపాదించారు. శనివారం హైదరాబాదులోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ ఎన్టీఆర్ ఆర్డిటోరియంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ట్రస్ట్ మరియు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ వారు సంయుక్తంగానిర్వహించిన జాతీయ స్థాయి కూచిపూడి నృత్యం పోటీలలో మిర్యాలగూడకు చెందిన శ్రీపాద శ్రీ వెన్నెలకు జూనియర్ కేటగిరీలో జాతీయస్థాయిలో ప్రధమ బహుమతి సాధించడం జరిగింది. ఆదివారం నాట్య గురువు కలకొండ రాము సిరి వెన్నెలను అభినందించి మాట్లాడుతూ శ్రీపాద సిరివెన్నెల 2023 నుండి 2025 వరకు హైదరాబాద్, తిరుపతి, గుంటూరు,నల్గొండ వంటి వివిధ ప్రాంతాలలో ఎన్నో బహుమతులను సాధించడం జరిగిందన్నారు. వారి తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లనే ఐదు సంవత్సరా లుగా నాట్యం నేర్చుకోవడం తోపాటు చదువులో కూడా బాగా రాణిస్తుందన్నారు. భవిష్యత్తులో నాట్యంలో మరింత నైపుణ్యం సాధించి ఇంకా మంచి పర్ఫామెన్స్ ఇస్తూ ఇంకా ఎన్నో అవార్డులు సాధించాలని వారు కోరారు.

# దివ్యాంగ ఉద్యోగుల సంఘం నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

## జిల్లా అధ్యక్షుడిగా చనమోలు లక్ష్మీనారాయణ



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 14,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలోని షాబూనగర్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం దివ్యాంగ ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా చనమోలు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, ఆర్థిక కార్యదర్శిగా బంటు నాగేందర్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దివ్యాంగ ఉద్యోగులు వారు పని చేసేటటువంటి స్థలాల్లో ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి, ప్రభుత్వం తరఫునవారికి రావలసిన వసతి సౌకర్యాల కోసం జిల్లా శాఖ తరఫున ప్రభుత్వానికి తెలియపరచి, సమస్యలు తీర్చడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం మాలి వెంకట్ రెడ్డి అంజి రెడ్డి, రాష్ట్ర కమిటీ ఇంచార్జ్ ఉపాధ్యక్షుడు ఉప్పల సురేందర్ వివిధ డివిజన్,మండలాల బాధ్యులు రుద్రాక్ష సీనయ్య, షేక్ సయ్యద్ హుస్సేన్, సైదాచారి, నాగభూషణాచారి, జానయ్య ,సరిత, జానకమ్మ పాల్గొన్నారు.

# ఇంటి స్థలాలకు ఇచ్చిన భూమిని వాటికే కేటాయించాలి

నాంపల్లి, సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి):ఇంటి స్థలాల కోసం ప్రభుత్వం గతంలో కేటాయించిన పేదలకు భూమిని ఇంటి స్థలాలకే ఇవ్వాలని సిపిఐఎం నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. ఆదివారం మండలంలోని గట్లమల్లేపల్లి లో ఆయన మాట్లాడుతూ గత 25 ఏళ్ళ క్రితం చంద్రబాబు ప్రభుత్వంలో ఇంటి స్థలాల కోసం కొనుగోలు చేసిన సర్వే నెంబర్ 6,7 సర్వే నెంబర్లు నాలుగెకరాల భూమిని వేరే స్థలాలకు మళ్లించకుండా కేవలం నివాసం కోసమే ఉపయోగించాలని ఆయన కోరారు. కానీ ప్రభుత్వాలు మారుతా ఉన్న అట్టి భూమిని కొంతమంది ఆక్రమణకు గురిచేయాలని చూసినప్పుడు సిపిఐ(ఎం) పార్టీ కబ్జాదారులను ఎదుర్కొని ఆందోళన కార్యక్రమాలు చేపట్టింది. భూమిని అరులైన వాళ్లకి ఇంటి స్థలాల కోసమే కేటాయించాలన పలుమార్లు ధర్నాలు, రాస్తారోకోలు చేసింది. అయినా ఇంతవరకు ఆ సమస్యని పరిష్కరించలేదు. వెంటనే ఇంటి స్థలాల పట్టాలు పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో రైతు వేదికలకు పల్లె ప్రకృతి వనాలకు ఈ భూమి నుండి తహసిల్దార్ చాంబర్లో కూర్చొని అర్హులైన వారితో మాట్లాడి మీ భూమి మీకే ఇస్తామని హామీ ఇచ్చి లేఔట్ తీసి పంపిణీ చేస్తామని సిపిఎం నాయకులతో తహసీల్దార్ హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పటివరకు ఆ హామీ నెరవేర్చలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, గడ్డం ఎల్లేష్, రాములు, వెంకటయ్య, సైదులు, పాల్గొన్నారు.



# దీర్ఘకాలిక రుగ్మతలకు హెూమియోపతితో మంచి ఫలితాలు

## -డాక్టర్ జాస్తి సుబ్బారావు కోదాడ ప్రముఖ సీనియర్ వైద్యులు

**అనంతగిరి, సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి:**

దీర్ఘకాలిక రుగ్మతలకు ఎలక్ట్రో హెూమియోపతి వైద్యం మంచి ఫలితాలను ఇస్తుందని ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు ఆదివారంలో నూర్ ఎలక్ట్రో




హెూమియో హెల్త్ కేర్ సెంటర్ ను డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ రామారావులు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రో హెూమియో హెల్త్ కేర్ సెంటర్ నిర్వాహకులు హకీమ్ ఖాజా గత కొన్ని సంవత్సరాలుగా హెూమియోపతిలో తనదైన వైద్య శైలిని కనబరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు దీర్ఘకాలంగా నయం కాని రుగ్మతలకు హెూమియోపతి వైద్యం ఒక మార్గదర్శకం అని అన్నారు అనంతరం హకీం ఖాజా మాట్లాడుతూ ప్రజలకు వైద్యం భారం కావద్దన్న ఉద్దేశంతోటే తను ఎలక్ట్రో హెూమియో హెల్త్ కేర్ సెంటర్ ను ప్రారంభించినట్లు తెలిపారు గత కొన్ని సంవత్సరాలుగా తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా



ప్రజలకు మరింత సేవ చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రామారావు, నేను సైతం సమాజం కోసం ఫౌండర్ బ్రదర్ షఫీ, ప్రముఖ సినీ డైరెక్టర్ మహాలంక సైనాపతి, డాక్టర్ కిజర్, రామినేని శ్రీనివాసరావు, విశ్వేశ్వరరావు, వెంకటేశ్వర్లు,కోటేశ్వరరావు, రమేష్,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## కార్యకర్తలకు నాయకులకు అండగా నిలిచిన మాజీ మంత్రి ఆర్డీఆర్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి):అందరికీ అండగా నిలిచిన నాయకులు మాజీ మంత్రి ఆర్డీఆర్ అని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ పై ఓవర్ వద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడుగుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి,కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ మాజీ మంత్రి ఆర్డీఆర్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా నిలిచారన్నారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను,నాయకున్ని గుర్తించి అవకాశాలు కల్పించారన్నారు.అదే విధంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడుగుల నవీన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పలువురు ప్రముఖులు,నాయకులు,కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ,మాజీ కౌన్సిలర్లు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వేణుగోపాల స్వామి ఆలయంలో సుదర్శన హొూమం

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 14 ( ప్రజా జ్యోతి):**

మండలపరిధిలో గోపలాయ పల్లి గ్రామం గుట్టపైన వెలిసిన స్వయంభు శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో ఆదివారం సుదర్శన హొూమం, నరసింహ హొూమం, వేద పాఠశాల ప్రిన్సిపాల్, దేవాలయ ప్రధాన పూజారి, దత్తాత్రేయ శర్మ, దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ధర్మపత్ని రాజేశ్వరి దేవి, ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు, అనంతరం హొూమంలో కూర్చున్న వారికి దేవాలయ ఆధ్వర్యంలో శాలువాగప్పి సన్మానించారు. వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.దేవాలయ కార్యనిర్వాహణాధికారి చిక్కేటి వెంకటరెడ్డి, హొూమంలో కూర్చున్న వారు తీగల యాదగిరిరావు ధర్మపత్ని చంద్రకళ. దేవేందర్ గౌడ్ ధర్మపత్తులు సుజాత. దీప విజయభాస్కర్



రెడ్డి ధర్మపత్ని నిర్మలాదేవి. అంజయ్య ధర్మపత్ని మల్లేశ్వరి. అనంత చారి ధర్మపత్ని గీత. శ్రీమన్నారాయణ ధర్మపత్ని రమాదేవి, ఈ కార్యక్రమంలో దోసపాటి విష్ణుమూర్తి, షరాబు శ్రీనివాసు, దేవాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి - ఎమ్మార్పీఎస్ నాయకులు వేణు

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 14 ( ప్రజా జ్యోతి):**



వికలాంగులకు 4000 పెన్షన్ 6000 పెంచాలని వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు గీతా కార్మికులు నేతా కార్మికులు చేయూత పెన్షన్ దారులకు 2000 పెన్షన్ 4000 పెంచాలని, కండరాల క్షీణత కలిగిన వారికి 15000 నూతనంగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే మంజూరు చేయాలని కోరారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు చెర్కుపల్లి వేణు పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల వృద్ధులు వితంతువులు వికలాంగులు చేయూత పింఛన్దారులందరు, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ యువనేత నవీన్ యాదవ్ కి ఇవ్వాలి

## -బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్

**మునగాల సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి):-**

జూబ్లీహిల్స్ జరగబోయే ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున యువ నేత వల్లాల నవీన్ యాదవ్ కు కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ కు చెందిన నవీన్ యాదవ్ గత 20 సంవత్సరాలుగా నవనిర్మాన్ అనే స్వచ్ఛంద సంస్థ పేరుతో ఎంతోమంది పేదలకు సహాయం చేశారని అలాగే పేద విద్యార్థులకు కోచింగ్ ఇప్పించి ఎంతోమంది గవర్నమెంట్ ఉద్యోగాలకు ఎంపికయ్యాలా చేశారని అన్నారు నవీన్ యాదవ్ లాంటి నాయకుడు ఎమ్మెల్యే అయితే ఎంతోమంది పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు గత ఎన్నికలలో కూడా స్వల్ప మెజార్టీతో ఎమ్మెల్యే చేజారిందని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం బీసీల తరఫున నవీన్ యాదవ్ కు జూబ్లీహిల్స్ టికెట్టు ఇవ్వాలని అన్నారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ నవీన్ యాదవ్ లాంటి నిజాయితీపరుడు ఎమ్మెల్యే అయితే ఎంతోమంది పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు

# తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్

**మునగాల సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి):-**

తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని, పోరాట చరిత్ర చెరిపితే చెరిగిపోనిదని, అదే స్ఫూర్తితో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ అన్నారు. ఆదివారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని చిల్లంచర్ల రఘునాథం భవనం సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జెండాను ఆవిష్కరించి, అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం వల్లే పోలీస్ యాక్షన్, భూస్వామ్య వ్యవస్థ పతనమైనదని, భూ సంస్కరణ ఏ జెండాతో దేశం ముందుకు వచ్చిందని అన్నారు. భూర్జువపార్టీలు ఆనాడు జరిగిన పోరాటంలో ఎక్కడ కూడా కనిపించని వారు తెలంగాణ సాయుధ పోరాటాన్ని మత పోరాటంగా వక్రీకరిస్తున్నారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ధర్మబిక్షం, భీమ్ రెడ్డి నర్సింహారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చాకలి ఐలమ్మ, మగ్దూం మొయినుద్దీన్ పోరాటాలు చేశారని తెలిపారు. మునగాల పరగాణ ప్రాంతంలో 36 మంది వీరమరణాలు పొందారని, 26 మంది కాల్పుల్లో మరణించారని అన్నారు. ఈప్రాంతంలో ముఖ్యులు సీమ గురవయ్య ,ఉప్ప రామయ్య, గట్టు గోపాలకృష్ణయ్య, కేశబోయిన ముత్తయ్య, సుంకర లక్ష్మి నర్సయ్య, ఉప్పల లక్ష్మారెడ్డి, చిల్లంచర్ల రఘునాదం లు పోరాటాలు చేసినవారిలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాఘవరెడ్డి, సాలెరవి, శివ కొండగాని శ్రీను, దేశగాని శ్రీను, జక్కుల శేఖర్, సిపిఎం నాయకులు బర్రి శ్రీరాములు, స్టాలిన్ రెడ్డి, బచ్చలకూర స్వరాజ్యం నాయకులు రమేష్ కందిబండ సత్యనారాయణ, యూగేందర్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# వేణుగోపాల స్వామి ఆలయంలో సుదర్శన హొూమం

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 14 ( ప్రజా జ్యోతి)**

: మండలపరిధిలో గోపలాయ పల్లి గ్రామం గుట్టపైన వెలిసిన స్వయంభు శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో ఆదివారం సుదర్శన హొూమం, నరసింహ హొూమం, వేద పాఠశాల ప్రిన్సిపాల్, దేవాలయ ప్రధాన పూజారి, దత్తాత్రేయ శర్మ, దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ధర్మపత్ని రాజేశ్వరి దేవి, ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు, అనంతరం హొూమంలో కూర్చున్న వారికి దేవాలయ ఆధ్వర్యంలో శాలువాగప్పి సన్మానించారు. వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.దేవాలయ కార్యనిర్వాహణాధికారి చిక్కేటి వెంకటరెడ్డి, హొూమంలో కూర్చున్న వారు తీగల యాదగిరిరావు ధర్మపత్ని చంద్రకళ. దేవేందర్ గౌడ్ ధర్మపత్తులు సుజాత. దీప విజయభాస్కర్ రెడ్డి ధర్మపత్ని నిర్మలాదేవి. అంజయ్య ధర్మపత్ని మల్లేశ్వరి. అనంత చారి ధర్మపత్ని గీత. శ్రీమన్నారాయణ ధర్మపత్ని రమాదేవి, ఈ కార్యక్రమంలో దోసపాటి విష్ణుమూర్తి, షరాబు శ్రీనివాసు, దేవాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

చిట్యాల సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి ప్రతినిధి)బీ చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన గుత్తా నరసింహారెడ్డి,సుంకరి నరసింహ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో గుత్తా నరసింహారెడ్డి లక్ష రూపాయలు,సుంకరి నరసింహ కు 60 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పల్లపు బుద్ధుడు,మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి,పట్ల జనార్ధన్, జనపాల శ్రీను,పాకాల దినేష్, కురుపటి లింగయ్యా,మర్రి రమేష్, మెడబోయిన శ్రీను,బోయ స్వామి, ఎలిమినేటి హరిప్రసాద్, అనంతల శంకర్,మందుగుల్ల కుమార్, బోయ లక్ష్మయ్య, గంగాపురం వెంకన్న, బోయ రాములు,మర్రి సత్తయ్య, కంబాలపల్లి లింగస్వామి, జనపాల నరసింహ, అంతటి నాగరాజు, మాధగోని వెంకన్న,మాధగోని మహేష్,బొడ్డు యాదయ్య, వసుపుల శంకర్,పాకల అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయ భూముల రక్షణకై కలెక్టరేట్ కార్యాలయం ముందు 18న దీక్ష

## చేకూరి గణేష్ మాదిగ

**చిట్యాల సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో శ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థానం 102 ఎకరాల దేవాలయ భూమి కలదు ఈ యొక్క భూమిని పరిరక్షించాలని గత కొన్ని నెలలుగా రెవిన్యూ, దేవాదాయ అధికారులకు జిల్లా కలెక్టర్ పలుమార్లు విన్నవించిన జాతీయ రహదారికి ఆనుకొని రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామ పరిధిలోని ఏర్పాటు చేయనున్న కాలుష్య పరిశ్రమ మరియు వెంచర్ నిర్మాణానికి అవసరమైన తారు రోడ్డు మార్గాన్ని 100 ఫీట్ల వెడల్పుతో దేవాలయ భూముల నుండి ప్రైవేటు వ్యక్తులు పనులు చేపట్టడం జరుగుతుంది.ఇట్టి పనులను తక్షణమే నిలుపుదల చేసి సంబంధిత వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆ యొక్క భూమికి నాలుగు వైపులా హద్దులు నిర్ణయించి కంచెను ఏర్పాటు చేయాలని కోట్లాది రూపాయల విలువ చేసే భూముల పరిరక్షించాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న




దేవాదాయ రెవెన్యూ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పలు డిమాండ్ల తో సెప్టెంబర్ 18 న నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు దీక్షను చేయనున్నట్టు ఈ యొక్క దీక్షను పార్టీలకు అతీతంగా ప్రైవేటు వ్యక్తుల వశం కాకుండా కాపాడాలుకునే ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయగలరని లేనిపక్షంలో రాబోయే ఎలక్షన్లో ఆ వ్యక్తులకు తగిన గుణపాఠం చెప్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల దామోదర్, ఎర్పుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలురవసతి గృహంలో తల్లిదండ్రుల సమావేశం



**చిట్యాల సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో ప్రభుత్వ బాలుర వసతి గృహంలో వార్డెన్ కమ్మంపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం వార్డెన్ మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పించే అనేక సదుపాయాలను ప్రస్తుత గృహాలలో ఉండే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. అనంతరము విద్యార్థులు తల్లిదండ్రులు వసతి గృహంలో మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి ఔదార్యం

**అంధ బాలుడి కుటుంబానికి అండ**

**ఏడున్నర లక్షల చెక్కు అందచేత**

**సంగారెడ్డి**

సామాజిక సేవా కార్యక్రమాల్లోనే కాదు.. ఉదారతలో సైతం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జయప్రకాశ్ రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి ముందుంటారు. తాజాగా ఆయన మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్న అంధ బాలుడి కుటుంబానికి ఆయన అండగా నిలిచారు. కామారెడ్డి జిల్లా గాంధారి మండలం లోంకా తండాకు చెందిన వికాస్ నాయక్ మూడేళ్ల వయస్సులో అనారోగ్యం బారిన పడ్డాడు. దీంతో అతడు కంటి చూపును కోల్పోయాడు. అతడి తల్లిదండ్రులు ఎన్ని ఆస్పత్రులకు తిరిగినా..వికాస్‌కు చూపు మాత్రం రాలేదు. ప్రస్తుతం నిజామాబాద్‌లోని అంధుల పాఠశాలలో వికాస్ ఐదో తరగతి చదువుతున్నారు. ఇక అతడికి చూపు లేకున్నా వికాస్ నాయక్.. గాయకుడిగా రాణిస్తున్నాడు. అయితే వికాస్ నాయక్ తండ్రికి రెండు కిడ్నీలు పాడైపోయి.. మంచం పట్టాడు. వికాస్ కంటి చూపు కోసం.. అతడి తండ్రి చికిత్స కోసం ఆ కుటుంబం భారీగా అప్పు చేసింది. దీంతో అసలుతోపాటు వడ్డీ సైతం భారీగా పెరిగిపోయింది. అప్పు వడ్డీ కలిసి.. దాదాపు రూ. 6 లక్షలకుపైగా దాటింది. ఈ నేపథ్యంలో ఇటీవల వికాస్ కుటుంబ సభ్యులు.. జగ్గారెడ్డిని కలిసి కుటుంబ పరిస్థితిని వివరించి.. తమకు సహాయం చేయాలంటూ జగ్గారెడ్డికి అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో శనివారం సంగారెడ్డిలోని తన నివాసానికి వికాస్ కుటుంబాన్ని జగ్గారెడ్డి పిలుపించుకున్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే.. చెరుపల్లి సీతారాములు

**బిజెపి నేతలు చరిత్రను వక్రీకరిస్తున్నారు..జూలకంటి రంగారెడ్డి**

**చిట్యాల సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే అని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి లు అన్నారు.నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో జరిపిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభలో వారు ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు.భూమి , భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకులు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిపిన మహత్తర పోరాటాన్ని మతపరమైన ఘర్షణలు గా బిజేపి నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందని చెప్పారు.ఈ పోరాటం లో నాలుగు వేల మంది బలిదానం కాగా,పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేయగా,మూడు వేల గ్రామాలకు విముక్తి లభించింది అని అన్నారు.నిజాం రజాకారుల అండ దండలతో దొరలు,భూస్వాములు గ్రామాల ప్రజలపై దోపిడీ, దౌర్జన్యాలు చేశారని చెప్పారు. నిజాం నవాబు,పటేల్ సైన్యం వచ్చిన తరువాత లొంగిపోలేదని, కమ్యూనిస్టు నాయకులతో అన్ని వర్గాల ప్రజలు ఐక్యం గా పోరాడిన ఫలితంగా మెడలు వంచారని,ఈ విషయం బిజేపి నేతలు వక్రీకరించి చరిత్ర మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సిపియం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి మాట్లాడుతూ గుండ్రాంపల్లి చుట్టు పక్కల గ్రామలలో కాశీం రజ్వీ, సయ్యద్ మక్బూల్ అరాచకాలను కమ్యూనిస్టు దళాలు దడ పుట్టించాయని చెప్పారు.ఎర్రజెండా ఎప్పుడు ప్రజల కోసం త్యాగాలు చేస్తుందని చెప్పారు.ముందుగా తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించగా పార్టీ జెండాను సీతారాములు ఆవిష్కరించారు. అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, బొజ్జ చిన్న వెంకులు,మల్లం మహేష్, జిట్ట సరోజ,పెంజర్ల సైదులు, రాచకొండ వెంకటేశ్వర్లు వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర,జిల్లా నాయకులు లూర్థు మారయ్య,కుమ్మరి శంకర్,అరూరి శ్రీను,కత్తుల లింగస్వామి,ఐతరాజు నర్సింహా,పంది నరేష్, కత్తుల యాదయ్య పాల్గొన్నారు.




# ఉదయం తాగే టీ నుంచి రాత్రి డిన్నర్ వరకు... ప్రతి దాంట్లో జీఎస్టీ

**ప్రజల దైనందిన జీవితంలో జీఎస్టీ భాగమైందన్న నిర్మలా సీతారామన్**

**ఉదయం టీ నుంచి రాత్రి భోజనం వరకు ప్రతిచోటా దాని ప్రభావం**

**12% శ్లాబులోని 99 శాతం వస్తువులు ఇప్పుడు 5% పరిధిలోకి**

**పారదర్శక విధానాలతో 1.5 కోట్లకు పెరిగిన పన్ను చెల్లింపుదారులు**

**రూ. 22.08 లక్షల కోట్లకు చేరిన జీఎస్టీ వసూళ్లు**

**రాష్ట్ర మంత్రుల భాగస్వామ్యంతోనే జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు**

**హైద్రాబాద్**

ప్రజల దైనందిన జీవితంలోని ప్రతి అంశంలోనూ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆదివారం చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ఉదయం తాగే టీ నుంచి రాత్రి తినే భోజనం వరకు ప్రతి వస్తువుపై జీఎస్టీ సంస్కరణల సానుకూల ఫలితాలు ప్రజలకు అందుతున్నాయని వివరించారు. ఈ సంస్కరణల వల్ల సామాన్యులకు ఎంతో మేలు జరుగుతోందని ఆమె స్పష్టం చేశారు. గతంలో 12 శాతం పన్ను శ్లాబులో ఉన్న 99 శాతం వస్తువులను ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ నిర్ణయం వల్ల అనేక నిత్యావసర వస్తువులు మరింత చౌకగా లభిస్తున్నాయని, తద్వారా సామాన్య ప్రజలకు ప్రత్యక్షంగా ఉపశమనం కలుగుతోందని అన్నారు. ఇన్ పుట్ ఖర్చులు తగ్గడంతో ఉత్పత్తి వ్యయం కూడా తగ్గి, అంతిమంగా వినియోగదారులకు ధరల భారం తగ్గుతుందని ఆమె విశ్లేషించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన పారదర్శక, సులభతరమైన పన్నుల విధానాల వల్లే గత ఎనిమిదేళ్లలో పన్ను పరిధిలోకి వచ్చే వ్యాపారాల సంఖ్య 66 లక్షల నుంచి 1.5 కోట్లకు పెరిగిందని ఆమె గణాం కాలతో సహా వివరించారు. పన్ను వర్గీక॑రణలను మరింత స్పష్టంగా, సులభంగా మార్చడం వల్ల వ్యాపారులకు ఎలాంటి గం దరగోళం లేకుండా పోయిందని, ఈ సౌలభ్యం తయారీదారులు, పంపిణీదారులు సైతం పన్ను వ్యవస్థలో చేరేందుకు ప్రోత్సాహాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. 2018లో రూ. 7.18 లక్షల కోట్లుగా ఉన్న స్థూల జీఎస్టీ వసూళ్లు, ఇప్పుడు రూ. 22.08 లక్షల కోట్లకు పెరిగాయని నిర్మలా సీతారామన్ వెల్లడించారు.